# అర్థశాస్త్రం పరిధి, ప్రాముఖ్యత

1. Oikou, Nomos ఏ భాషకు చెందిన పదాలు?

జ. గ్రీకు

2. Oikou, Nomos పదాలు ఏ భావాన్ని సూచిస్తాయి?

జ. గృహరంగ పాలన

3. నిత్య జీవితంలో ఎదుర్కొనే ఆర్థిక సమస్యలను, వాటి పరిష్కారాలను వివరించే శాస్త్రం?

జ. అర్థశాస్త్రం

4. అర్థశాస్త్రమునకు మరో పేరు?

జ. గృహ ఉపయోగకర శాస్త్రం

5. అర్థశాస్త్ర పితామహుడు?

జ. ఆడమ్‌స్మిత్

6. అర్థశాస్త్రం శాస్త్ర రూపం దాల్చి ఎన్ని సంవత్సరాలైంది?

జ. 200

7. అర్థశాస్త్రం సంపదకు సంబంధించిన శాస్త్రంగా నిర్వచించింది?

జ. ఆడమ్‌స్మిత్

8. అర్థశాస్త్రం శ్రేయస్సుకు సంబంధించిన శాస్త్రంగా నిర్వచించింది?

జ. మార్షల్

9. రాబిన్స్ అర్థశాస్త్రం దేనికి సంబంధించిన శాస్త్రంగా పేర్కొన్నాడు?

జ. కొరత

10. అర్థశాస్త్రంను సంక్షేమ అర్థశాస్త్రంగా అభివర్ణించింది?

జ. అమర్త్యసేన్

11. మానవ కోర్కెలను తీర్చే వస్తుసేవల ఉత్పత్తి ఎలా జరుగుతుందో తెలిపే శాస్త్రం?

జ. అర్థశాస్త్రం

12. ధరల పెరుగుదల, వస్తు మార్పిడి అంశాల్లో వ్యక్తుల, ప్రభుత్వ ప్రవర్తనను తెలిపే శాస్త్రం?

జ. అర్థ శాస్త్రం

13. సామాజిక శాస్త్రాల రాణిగా పరిగణిస్తున్న శాస్త్రం?

జ. అర్థ శాస్త్రం

14. అర్థశాస్త్రంలో ప్రతిభ కనబర్చిన వారికి ఏ సంవత్సరం నుంచి నోబెల్ బహుమతి ఇస్తున్నారు?

జ. 1969

15. మనదేశానికి చెందిన భారతరత్న గ్రహీత డా. అమర్త్యసేన్‌కు ఏ సంవత్సరంలో నోబెల్ బహుమతి లభించింది?

జ. 1998

16. ఉత్పత్తిలో వినియోగ వస్తువులకు ప్రాధాన్యతనిస్తే దేశార్థిక భవిష్యత్తు?

జ. దెబ్బతింటుంది

17. ఆధునిక కాలంలో అర్థశాస్త్రాన్ని రెండుగా వర్గీకరించింది?

జ. రాగ్నర్‌ఫ్రిష్

18. సూక్ష్మ, స్థూల అర్థశాస్త్రాలు దేనిలో ముఖ్య భాగాలు?

జ. అర్థశాస్త్రం

19. Mikros అనే గ్రీకు పదానికి అర్థం?

జ. సూక్ష్మ

20. Macros అనే గ్రీకు పదానికి అర్థం?

జ. స్థూల

21. సూక్ష్మ అర్థశాస్త్రమునకు(Micros Economics) మరోపేరు?

జ. ధరల సిద్ధాంతం

22. స్థూల అర్థశాస్త్రమును ఏ సిద్ధాంతం అని కూడా అంటారు?

జ. ఆదాయ సిద్ధాంతం

23. స్థూల అర్థశాస్త్రం దేనికి ప్రాధాన్యతనిస్తుంది?

జ. జాతీయాదాయం

24. రగ్నార్‌ఫ్రిష్ ఏ సంవత్సరంలో అర్థశాస్త్రాన్ని సూక్ష్మ, స్థూల అర్థశాస్త్రాలుగా విభజించాడు?

జ. 1933

25. మానవ కోర్కెలను తీర్చే వస్తువులను ఏమంటారు?

జ. వినియోగ వస్తువులు

26. ప్రకృతిలో విరివిగా, ధర చెల్లించకుండా ఉచితంగా లభించే వస్తువులు?

జ. ఉచిత వస్తువులు

27. ఉచితంగా లభించని, డబ్బు చెల్లించి కొనే ప్రతి వస్తువు?

జ. ఆర్థిక వస్తువు

28. ఉత్పాదక వస్తువులకు మరోపేరు?

జ. మూలధన వస్తువులు

29. పూర్తిగా తయారు కాని వస్తువులను ఏమంటారు?

జ. మాధ్యమిక వస్తువులు

30. రోడ్డు, వీధి దీపాలు, రక్షణ దళాల సేవలు, పార్కులను ఏ వస్తువులుగా పిలుస్తారు?

జ. పబ్లిక్ వస్తువులు

31. గాలి, నీరు, సూర్యరశ్మి ఏ వస్తువులు?

జ. ఉచిత వస్తువులు

32. సాధారణ పరిభాషలో సంపద అంటే?

జ. ప్రజల వద్దనున్న ద్రవ్యం

33. భూములు, భవనాలు, ఆర్థిక వస్తువులన్నింటిని వాస్తవంగా దేనిగా భావిస్తారు?

జ. సంపద

34. ఆదాయానికి మూలం?

జ. సంపద

35. ఓ ప్రవాహంలా, అంతులేని చక్రంలా ఉండేది?

జ. ఆదాయం

36. మానవ కోరికలను సంతృప్తి పరచగలిగే వస్తుసేవలకుండే శక్తిని అర్థశాస్త్రంలో ఏమని పిలుస్తారు?

జ. ప్రయోజనం

37. చెక్కతో కుర్చీని తయారుచేయడం వల్ల కుర్చీకి ఏ ప్రయోజనం వస్తుంది?

జ. రూప ప్రయోజనం

38. వైద్యులు, ఉపాధ్యాయులు, లాయర్ల సేవలు ఏ ప్రయోజనం?

జ. సేవ ప్రయోజనం

SAKSHI

39. హిమాచల్ ప్రదేశ్‌లో పండే యాపిల్స్ వివిధ ప్రాంతాలకు తరలించినప్పుడు చేకూరే ప్రయోజనం?

జ. స్థల ప్రయోజనం

40. వ్యాపారస్తులు, ఆహార ధాన్యాలను కొనుగోలు చేసి, నిల్వ ఉంచి సంవత్సరం పొడవునా వాటిని అమ్మడం వల్ల వాటికి ఏర్పడేది?

జ. కాల ప్రయోజనం

41. అర్థశాస్త్రంలో విలువ అనే పదానికి అర్థం?

జ. మారక విలువ

42. ఓ వస్తువును వినిమయం చేసేటప్పుడు దానికి బదులుగా పొందే ఇతర వస్తువులు?

జ. వినిమయ విలువ / మారకం విలువ

43. మారకం విలువ ఏ వస్తువులకు ఉండదు?

జ. ఉచిత వస్తువులు

44. వస్తువు విలువను ద్రవ్యరూపంలో చెప్పినట్లైతే దానిని ఏమంటారు?

జ. ధర

45. ఓ వస్తువు ద్రవ్యంలో ఏ రేటులో వినిమయం చెందుతుందో, ఆరేటు ఆ వస్తువు?

జ. ధర

46. మానవుడి కోరికలు?

జ. అపరిమితం

47. అర్థశాస్త్రానికి మూల బిందువులు?

జ. కోరికలు

48. కోర్కెలు తీర్చుకోవడంలో ఉండేది?

జ. ప్రత్యామ్నాయం

49. విలాస వస్తువు కానిది?

జ. దుస్తులు

50. పోస్ట్‌మన్‌కు ఓ సైకిల్?

జ. అవసరం

51. భౌతిక వస్తురాశి నుంచి పొందే శ్రేయస్సుకు మాత్రమే ప్రాధాన్యత ఇచ్చిన నిర్వచనం?

జ. శ్రేయస్సు నిర్వచనం

52. శ్రేయస్సు నిర్వచనం వేటిని పరిగణనలోకి తీసుకోలేదు?

జ. వనరుల కొరత

53. వస్తువు అన్ని యూనిట్ల నుంచి పొందే ప్రయోజనం మొత్తాన్ని ఏమంటారు?

జ. మొత్తం ప్రయోజనం

54. వస్తువు అదనపు యూనిట్ వల్ల మొత్తం ప్రయోజనానికి కలిపే ప్రయోజనం ?

జ. ఉపాంత ప్రయోజనం

55. వినియోగానికి మూలం ?

జ. కోరికలు

56. అవసరాలు, సౌకర్యాలు, విలాసాలు తీర్చుకోవడానికి వస్తువులు, సేవలను ఉపయోగించడం?

జ. వినియోగం

57. వస్తుసేవలను ఉపయోగించుకునేవారిని ఏమంటారు?

జ. వినియోగదారులు

58. ముడి పదార్థాలకు ప్రయోజనం కలుగజేసి అంతిమ వస్తువుగా రూపుదిద్దే పక్రియ?

జ. ఉత్పత్తి

59. ఉత్పత్తికి ఆధారం?

జ. వినియోగం

60. ప్రయోజనాలను సృష్టించడాన్ని ఏమంటారు?

జ. ఉత్పత్తి

61. ఉత్పత్తి ప్రక్రియలో పాల్గొన్నందుకు ఉత్పత్తి కారకాలకు ప్రతిఫలాలు చెల్లించడాన్ని ఏమంటారు?

జ. పంపిణీ

62. ఉత్పత్తి పక్రియలో పాల్గొన్నందుకు భూమికి ప్రతిఫలంగా చెల్లించేది?

జ. భాటకం

63. శ్రమకు ప్రతిఫలంగా చెల్లించేది?

జ. వేతనం

64. మూలధనానికి ప్రతిఫలం?

జ. వడ్డీ

SAKSHI

65. వ్యవస్థాపనకు ప్రతిఫలం?

జ. లాభం/ నష్టం

67. ఆర్థిక సమస్యలకు ముఖ్యకారణం?

జ. కొరత

68. రాబిన్స్ an Essay on the Nature and Significance of Economics Science అనే గ్రంథం ఏ సంవత్సరంలో ప్రచురించాడు?

జ. 1931

69. ఉత్పత్తికి సహకరించే సాధనాలను ఏమంటారు?

జ. ఉత్పత్తి సాధనాలు/ కారకాలు

70. ప్రకృతి వరప్రసాదం?

జ. భూమి

71. ప్రతిఫలాన్ని ఆశించి చేసే శారీరక, మానసికమైన పని?

జ. శ్రమ

72. శ్రమను అందించేది?

జ. శ్రామికులు

73. యంత్రాలు , పరికరాలు, భవనాలు ఇతర సామగ్రిని ఏమంటారు?

జ. మూల ధనం

74. శ్రామికులకిచ్చే వేతనాలు, విద్యుచ్ఛక్తి ఇంధనం ఏ మూలధనం?

జ. చర మూలధనం

75. స్థిర మూలధనానికి ఉదాహరణ?

జ. యంత్రాలు, భవనాలు

76. ఉత్పత్తి ప్రక్రియను ప్రారంభించే కార్యాన్ని దేనిగా వ్యవహరిస్తారు?

జ. వ్యవస్థాపన

77. వ్యవస్థాపన చేసే వ్యక్తులు?

జ. వ్యవస్థాపకులు/ ఉద్యమదారులు

78. స్థిర, చరమూలధనం దేనిలో భాగాలు?

జ. మూలధనం

79. వ్యాపార సంస్థలకు గృహరంగాలు చెల్లించేది వేటికి ఆదాయం?

జ. సంస్థలకు

80. ఓ యూనిట్ కాలంలో ఉత్పత్తి అయ్యే వస్తుసేవలు, ఆదాయం, గురించి వివరించేది?

జ. చక్రీయ ప్రవాహం

81. వ్యాపార సంస్థలు వస్తువుల అమ్మకంను ఏ రంగానికి బదిలీ చేస్తాయి?

జ. గృహరంగం

82. వ్యాపార సంస్థలకు గృహ రంగాలకు మధ్య వాస్తవిక, ధన ప్రవాహంను చూపించే కార్యకలాపం?

జ. చక్రీయ పవాహం

83. ఉత్పత్తి సంస్థల నుంచి కొనుగోలు దారులకు ప్రవహించేది?

జ. వస్తు సేవలు

84. ఉత్పత్తి సంధాన కర్తలుగా వ్యక్తులు గృహరంగాల నుంచి వేటికి సేవలను అందిస్తారు?

జ. సంస్థలకు

SAKSHI